ఎన్నికల కౌంటింగ్.. బెట్టింగుల జోరు...!

◆ లోక్‌సభ అభ్యర్థుల గెలుపోటములపై అంచనా ◆ ఎపి ఫలితాలపైనా పందెం కాస్తున్న నగరవాసులు

హైదరాబాద్, జూన్ 3 ప్రభాతవార్త

బెట్టింగ్, బుకీలు అనే మాటలు క్రికెట్ పోటీల సమయంలో తరచుగా వినబడుతుంటాయి. క్రికెట్ పోటీలపై కాసే బెట్టింగ్‌లలో ప్రపంచ వ్యాప్తంగా కోట్లు చేతులు మారుతుంటాయి. కానీ ప్రస్తుతం లోక్‌సభ, ఆంధ్రప్రదేశ్ శాసనసభఎన్నికల్లో ఎవరు అధికారంలోకి వస్తారు..? ఎక్కడెక్కడ ఎవరు గెలుస్తారు..? ఏపీలో కాబోయే ముఖ్యమంత్రి ఎవరంటూ బెట్టింగ్‌లు జోరుగా సాగుతున్నాయి. ఇలా హాట్ సీట్లపై బెట్టింగ్‌లు కట్టిస్తూ కమీషన్లు గుంజుకుంటున్నారు బెట్టింగ్ రాయుళ్లు. ఈసారి ఎన్నికలు హోరాహోరిగా సాగడంతో ఇటు తెలంగాణలో, ఆటు ఏపీలో బెట్టింగ్‌ల జోరు పెరిగింది. తెలంగాణలో ప్రధాన పార్టీల నుండి ప్రముఖులు పోటీ చేస్తున్న పార్లమెంట్ నియోజకవర్గాలు హాట్ సీట్లుగా మారాయి. ఆయాస్థానాల్లో అభ్యర్థుల గెలుపోటములపై స్థానికంగానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భారీ మొత్తంలో బెట్టింగ్‌లు జరుగుతున్నాయి.

లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రారంభంకానున్నాయి. దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు, శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది. ఎవరి విజయంపైనా విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు పోలింగ్ సరళి, ఎగ్జిట్ ఫోల్స్‌పై అంచనాలు వేస్తున్నారు. ఎక్కడ పరిస్థితులు అనుకూలించాయో..ఎక్కడ ప్రతికూలంగా మారాయో వారు మథనపడుతున్నారు. మరోవైపు ఎగ్జిట్ పోల్స్ చూస్తూ.. ఫాలోవర్లతో విశ్లేషిస్తూ.. ఎన్నికలపై బెట్టింగ్ దందా జోరుగా సాగుతోంది. ఏ సీజన్ అయినా క్యాష్ చేసుకునే బెట్టింగ్ రాయుళ్లు.. ఇప్పుడు లోక్‌సభతో పాటు ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలపై పడ్డారు. ఇప్పటికే రూ.2,500 కోట్లకుపైగా దాందా సాగినట్లు సమాచారం. జూన్ 1న సాయంత్రం విడుదలైన ఎగ్జిట్ పోల్స్ తర్వాత నుండి ఫలితాలు వెలువడే జూన్ 4వ తేదీ వరకు బెట్టింగ్ దందా మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు.లోక్‌సభ ఎన్నికల ఫలితాలు దేశ వ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్నాయి. ఎన్నికల ఫలితాలపై నగరంలో జోరుగా బెట్టింగ్‌లు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఒక పార్టీ గెలుపుపై రెట్టింపు పందేలు జరుగుతున్నాయి.అంటే ఆ పార్టీపై రూ. లక్ష కాస్తే అవతలవాళ్లు రూ.2లక్షలు ఇవ్వాలన్న మాట. మంగళవారం కౌంటింగ్ జరిగేంతవరకు బెట్టింగ్‌లు మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. బిజెపి హ్యాట్రిక్ కొడుతుందా? అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అదే ఊపుతో కొనసాగుతుందా? అంటూ భారీగా పందెం కాస్తున్నారు. మరోవైపు, మేడ్చల్‌లో గెలిచేది ఈటల రాజేందరా? సికింద్రాబాద్‌లో విజయం కిషన్‌రెడ్డి వర్తిస్తుందా? పద్మారావు-దానం నాగేందర్‌ల వైపు జనం మొగ్గుచూపుతారా? చేవెళ్లలో పరిస్థితి ఏంటి? ఆంధ్రప్రదేశ్‌లో కూటమీ విజయం సాధిస్తుందా? వైఎస్ జగన్, నారా చంద్రబాబు నాయుడు, పవన్‌కల్యాణ్, లోకేష్‌ల మెజార్టీ ఎంత ఉండొచ్చు? ఇలా అనేక రకాలుగా బెట్టింగ్‌లు వేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనే విషయంతో పాటు టాప్ లీడర్ల గెలుపు, ఓటమిలపై కూడా అభ్యర్థుల వారీగా ఒకటికి మూడు రెట్లే ఇస్తాం ఒకటికి రెట్టింపు ఇస్తామంటూ పందెం కాస్తున్నారు బెట్టింగ్ రాయుళ్లు.నగరంలో బెట్టింగ్ నిర్వహిస్తే పట్టుబడే అవకాశం ఉందని గుర్తించిన బుకీలు..ఇతర ప్రాంతాల నుంచి దందా సాగిస్తున్నట్లు సమాచారం. పోలీసులు ఇతర ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల పనుల్లో బిజీగా ఉండటంతో వీటిపై దృష్టి సారించ లేకపోతున్నారు. ఇదే అదునుగా బెట్టింగ్ రాయుళ్లు విజృంభిస్తున్నారు.

ఆంక్షలు, భద్రతా చర్యల మధ్య ఎన్నికల కౌంటింగ్

ఎలెక్షన్ రిజల్ట్ సందర్భంగా 144 సెక్షన్
ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్న పోలీసులు
సందర్భానుసారంగా ట్రాఫిక్ మళ్లింపులు

హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు విడుదలవుతున్న సందర్భంగా శాంతి భద్రతలకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా ఈరోజు నగర పరిధిలో వివిధ ప్రాంతాలలోని కౌంటింగ్ సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలుపరుస్తున్నట్లు రాచకొండ కమీషనర్ తరుణ్ జోషీ ప్రకటించారు. ఓట్ల కౌంటింగ్, ఫలితాల విడుదల ప్రక్రియలకుగానూ 4, 5 తేదీలలో కట్టుదిట్టమైన ఆంక్షలు, భద్రతా చర్యలు అమలులో ఉంటాయని తెలుపుతూ, ఈ మేరకు అధికారిక ఉత్తరువు విడుదల చేశారు. దీంతో నగరంలో పోలీసు బృందాలు అప్రమత్తమయ్యాయి. నగర పరిధిలో ముషీరాబాద్,చాంద్రాయణగుట్ట, అంబర్‌పేట, మలక్‌పేట, సనత్‌నగర్, సికింద్రాబాద్, గోశామహల్, చార్మినార్, యాకుత్ పురం, కార్వాన్, నాంపల్లి, బహద్దూర్‌పురా,పొట్టి శ్రీరాములు నగర్, జూబ్లీహిల్స్, కంటోన్ మెంట్ ప్రాంతాలలో ఓట్ల కౌంటింగ్ కేంద్రాలున్నాయని, వీటితో కలిపి రాజధానిలో హైదరాబాద్,సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవేళ్ళ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 19 కౌంటింగ్ కేంద్రాలున్నాయని తెలిపారు. కౌంటింగ్ రోజు ఈ 19 కేంద్రాల వద్దా దాదాపు 10 వేల మందికి పైగా పోలీసులు బందోబస్తు కల్పిస్తున్నారనీ, ఒకేచోట ఉన్న కొన్ని కౌంటింగ్ కేంద్రాల వద్ద వెయ్యికి పైగా పోలీసులు గస్తీ కాస్తారని తెలిపారు. పోలీసు అధికారులు, హోం గార్డులతో పాటు మిలట్రీ, పారా మిలట్రీ దళాలు కూడా డ్యూటీలో ఉండనున్నారు. కౌంటింగ్ కేంద్రాలకు ఎన్నికల సంఘం జారీ చేసిన పాసులు ఉన్న సిబ్బంది, వివిధ పార్టీల ఏజెంట్లు, మీడియా ప్రతినిధులను మాత్రమే అనుమతిస్తామన్నారు. ఓట్ల కౌంటింగ్ సెంటర్లకు వచ్చే సంబంధిత అదికారులు నిర్దేశించిన చోట మాత్రమే వాహనాలను పార్క్ చేయాలని,అందుకుగానూ ప్రత్యేక పార్కింగ్ లాట్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. కౌంటింగ్ జరిగే రోజు రాచకొండ కమీషనరేట్ పరిధిలోని ఓట్ల కౌంటింగ్ సెంటర్లకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆంక్షలలో భాగంగా కౌంటింగ్ కేంద్రాలకు 500 మీటర్ల వరకూ గుంపులుగా జనాలు తిరగకుండా, ఎటువంటి అసాంఘిక చర్యలకూ, అల్లర్లకూ పాల్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలకు 1కిలోమీటర్ దూరంలో పెద్దఎత్తున జనంతో సభలు, సమావేశాలు నిర్వహించడం కానీ, రెచ్చగొట్టే విధంగా ప్రచారం చేయడం గాని చేయకుండా పలువురు నేతలనూ, అసాంఘిక శక్తులనూ ముందుగానే కట్టడి చేసినట్లు చెప్పారు. అంతేకాకుండా ఎక్కడా షామియానాలు, టెంట్లు కనబడకుండా చేయమని పోలీసు బృందాలను ఆదేశించినట్లు పేర్కొన్నారు.కౌంటింగ్ కేంద్రాల చుట్టుపక్కల ఐదుగురు కంటే ఎక్కువ మంది గనుక ఉన్నా, టమాటాల వంటి కూరగాయలు, విసరడానికి కోడిగుడ్లు, కర్రలు, జెండాలు, లాఠీలు, తుపాకులు, కత్తులు, ఇనపరాడ్లు, కంకరరాళ్లు, ఇటుకలు, బాంబులు, యాసిడ్ బాటిళ్లు, పెప్పర్ స్ప్రేలు తదితర మారణాయుధాలు ఎవరి దగ్గరైనా ఉన్నా, వారిని తక్షణమే అరెస్ట్ చేస్తామన్నారు. అంతేకాకుండా ఫలితాల రోజు నగరంలోని లిక్కర్ షాపులు, స్టార్‌హోటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్లు, క్లబ్బులు తదితర మద్య విక్రయశాలలను బందు ప్రకటించినట్లు కమిషనర్ తెలిపారు. లిక్కర్ లైసెన్స్ కలిగి ఉన్న వివిధ హోటల్ వ్యాపారులకు మద్యం విక్రయాలకు అనుమతి లేదన్నారు. ఎన్నికల ఫలితాలు విడుదలైన అనంతరం, అల్లర్లను అడ్డుకునే నేపథ్యంలో రాజకీయ నాయకుల కటౌట్లకు, ఫొటోలకూ పాలాభిషేకాలు చేయకుండా, కుల మతాలపై ప్రభావితం చేసే వివిధ సింబళ్ళతో, నినాదాలతో ప్లకార్డుల ఊరేగింపులు జరగకుండా కట్టుదిట్టమైన నియమం విధించారు. దానితో పాటు డీజే పాటలను, రాజకీయ పాటలను ప్లే చేసే సౌండ్ సిస్టమ్‌లు, మైకులు ఎక్కడా కనబడకుండా,అరుపులు, కేరింతలతో జనాల కోలాహలాలు జరక్కుండా జాగ్రత్తలు తీసుకోనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా టపాసులను నిషేదించారు. ఏ పార్టీ అభిమానులు గానీ, కార్య కర్తలు గానీ రోడ్ల మీద, జనసంచారం ఉన్నచోట ఎటువంటి పేలుడుపదార్థాలు పేల్చడం గానీ, ప్రజలపై టపాసులు విసరడం గానీ చేయకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీసు శాఖ ప్రకటించింది. ఓట్ల కౌంటింగ్ కేంద్రాల సమీపంలో ట్రాఫిక్‌ని భద్రతా చర్యల దృష్ట్యా మళ్లించడం జరుగుతుందని, ఆ వివరాలు వివిధ సామాజిక మాధ్యమాలతో పాటు, రేడియోలోనూ, వార్తల్లోనూ, ట్రాఫిక్ లైవ్ యాప్‌లోనూ సందర్భానుసారంగా తెలుపుతామని అధికారులు ప్రకటనలో పేర్కొన్నారు. నియమ నిభందనలు అమలు పరిచే విషయంలో అందరూ పోలీసులకు సహకరించాలన్నారు. ప్రజల శాంతి భద్రతలకు ఎవరడ్డొచ్చినా వారిని దండించే విధంగా చర్యలు చేపట్టారు. ఆంక్షలు ఉల్లంఘించిన వారిని తక్షణమే అదుపులోకి తీసుకుని శిక్షిస్తామని పోలీసులు హెచ్చరించారు.

వర్షా కాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి
-డిప్యూటి కమిషనర్ రవి కుమార్

అధికారులకు సూచనలు చేస్తున్న డిప్యూటి కమిషనర్ రవికుమార్

అత్తాపూర్ జూన్ 3, ప్రభాతవార్త : రానున్న వర్షాకాలం సందర్భంగా జిహెచ్‌ఎంసి అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిహెచ్‌ఎంసి డిప్యూటీ కమిషనర్ రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని జిహెచ్‌ఎంసి కార్యాలయంలో ఇంజనిర్ల టీమ్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ... ఎక్కడెక్కడ నాలాలు ఉన్నాయో అక్కడ చెత్త పేరుకుపోకుండా సిబ్బందితో శుభ్రం చేయించాలన్నారు. వర్షాలు పడినప్పుడు ఎక్కడైన నీరు నిలిచిపోతే ఇంజనీర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు వెంటనే స్పందించి నీరు సాఫీగా వెళ్లే విధంగా చూడాలని చెప్పారు.అదేవిధంగా వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పురాతన భవనాలు, కాంపౌండ్ వాల్‌లను తొలిగించాలని సూచించారు. మైలార్‌దేవ్‌పల్లి, బాబుల్‌రెడ్డినగర్‌లో జరిగిన సంఘటన బాధాకరమని మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.అధికారుల ఆదేశాలతో కొన్ని శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను కూల్చడం జరిగిందని, ఇంకా ఎక్కడైన ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి అధికారులు, పాల్గొన్నారు.

నేడే కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక ఫలితాలు

కంటోన్మెంట్, జూన్ 3 ప్రభాతవార్త:

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడనున్నాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటీపడడంతో ఈ ఎన్నికల్లో తామే విజయం సాధిస్తామని ఎవరికివారే దీమా వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగాలన్నా అధికార పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలౌతాయని ఓటర్లు అర్థం చేసుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటువేశారని, 3 వేల ఓట్ల మెజార్టీ తో విజయం సాధిస్తామని కాంగ్రెస్ అభ్యర్థి దీమా వ్యక్తంచేశారు. అదేవిధంగా బిఆర్ఎస్ అభ్యర్థి నివేదిత సాయన్న గత నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలో బిఆర్ఎస్‌కు వచ్చిన 17 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా, అంతకంటే రెండింతల విజయం సాధిస్తామని బిఆర్ఎస్ అభ్యర్థి నివేదిత వ్యక్తం చేస్తుంది.

కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధి జరగాలంటే కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని, అందువల్ల కేంద్రంలో బిజెపి, కంటోన్మెంట్ అసెంబ్లీల్లో బిజెపి అభ్యర్థి విజయం సాధిసే ్తనే అభి వృద్ధి జరుగుతుందన్న దృఢసంకల్పంతో కంటో న్మెంట్ ఓటర్లు అటు లోక్‌సభ, ఇటు అసెంబ్లీకి బిజెపికి ఓట్లువేశారని కా ంగ్రెస్, బిఆర్ఎస్‌లకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్న ఉద్దేశంతో ఓటర్లు నిర్ణయించుకొని బిజెపి వైపు ఓట్లు వేశారని ఆ పార్టీ అభ్యర్థి వంశా తిలక్ వ్యక్తం చేస్తున్నారు. కంటో న్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో 3 ప్రధాన పార్టీలు పోటీపడగా ఎవరికి వారే తామే విజయం సాధిస్తామని దీమా వ్యక్తం చేస్తున్నా ్నరు. కంటో న్మెంట్ అసెంబ్లీ సీట్‌ను ఏ పార్టీ కైవసం చేసుకుంటుందో మంగళవారం మధ్యాహ్నం వరకు తీర్పు వెలబడనుంది.

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్

బిఆర్ఎస్ అభ్యర్థి నివేదిత

బిజెపి అభ్యర్థి వంశా తిలక్

టిక్..టిక్...టిక్

* మరి కొద్దిగంటల్లో తేలనున్న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు
* ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభించనున్న అధికారులు
* మొదటగా పోస్టల్ బ్యాలెట్ ..తర్వాత ఈవిఎంల లెక్కింపు

హైదరాబాద్, జూన్ 3,ప్రభాతవార్త:

లోక్‌సభ ఎన్నికల ఫలితాల విడుదలకు కౌంట్ డౌన్ మొదలైంది. మరికొద్ది గంటల్లో ఈవిఎంలలో నిక్షిప్తమైనఉన్న అభ్యర్థుల భవితవ్యం బయటపడనుంది. గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరితోపాటు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల ఫలితాలు వెలుబడనున్నాయి. నేటి ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైన సాయంత్రం వరకు కొనసాగనుంది. మొదటగా బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కొనసాగనుంది. ఆ వెంటనే ఈవిఎంల లెక్కింపు సాగుతుంది. దాదాపు అన్ని కేంద్రాల్లో సిసి కెమెరాల పహారాలో కౌంటింగ్ ప్రక్రియ జరగనుంది. అభ్యర్థుల గెలుపు, ఓటమల ప్రకటన తర్వాత ఆర్‌వో గెలిచిన అభ్యర్థికి సర్టిఫికేట్ అందజేయనున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని 13 ప్రాంతాల్లో 16 హాల్స్‌లో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటుచేశామని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. ఈమేరకు సోమవారం యూసఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రోనాల్డ్‌రోస్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో మూడుచోట్ల పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తామని చెప్పారు. ప్రతి కౌంటింగ్ హాల్‌లో 15టేబుళ్లు ఏర్పాటు చేశామని జూబ్లీహిల్స్‌లో 20టేబుళ్లు, యాకుత్‌పురాలో 24 రౌండ్లలో, చార్మినార్ నియోజక వర్గంలో 15 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ఇక కంటోన్మెంట్ ఉప ఎన్నికల ఓట్లను 17రౌండ్లలో లెక్కిస్తామని చెప్పారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఇలా ..

మొదటగా ఈవిఎం స్ట్రాంగ్‌రూంను పరిశీలకుడు, ఆర్‌వో, ఓఆర్‌వో, అభ్యర్థుల సమక్షంలో లాగ్‌బుక్‌లో ఎంట్రీ చేసిన తర్వాత తాళానికి ఉన్న సీల్‌ను అభ్యర్థుల సమక్షంలో తెరుస్తారు. అక్కడి నుంచి ఏజెంట్ల సమక్షంలో టేబుళ్లపై ఈవిఎంలను సిద్ధం చేస్తారు. ఈమొత్తం ప్రక్రియ వీడియో రికార్డింగ్ జరుగుతుంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961లోని రూల్ 54ఏలో వివరించిన విధంగా తొలుత రిటర్నింగ్ అధికారి టేబుల్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభమైన 30 నిమిషాల తర్వాత ఈవిఎంలో నిక్షిప్తమైన ఓట్లను లెక్కిస్తారు. నియోజక వర్గంలో పోస్టల్ బ్యాలెట్ లేకపోతే మొదటి నుంచే ఈవిఎంలోని ఓట్లను లెక్కిస్తారు. కౌంటింగ్ ప్రారంభించిన తర్వాత ఎవరూ కేంద్రం నుంచి బయటకు వెళ్లకూడదు. ఎన్నికల ఫలితాలు అధికారికంగా ప్రకటించిన తర్వాతే బయటకు వెళ్లడానికి అనుమతిస్తారు.

హైదరాబాద్ పార్లమెంట్ కౌంటింగ్ సెంటర్లు

హైదరాబాద్ పార్లమెంట్ స్థానానికి ఏడు నియోజక వర్గాల్లో అసెంబ్లీల వారీగా కౌంటింగ్ కేం ద్రాలను ఏర్పాటు చేశారు. కార్వాన్ అసెంబ్లీ ఓట్ల లెక్కింపు-మాసబ్‌ట్యాంక్‌లోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ, గోషామహాల్ -కోటి ఉమెన్స్ కాలేజీ, చార్మినార్--కమలానెహ్రూ పాలిటెక్నిక్ కాలేజీ ఫర్ ఉమెన్(ఎగ్జిబిషన్‌గ్రౌండ్), చంద్రాయణ గుట్ట -నిజాం కాలేజీ లైబ్రరీ హాల్ (బషీర్‌బాగ్), యాకత్‌పురా -ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని సరోజని నాయుడు వనితా మహవిద్యాలయం, బహదూర్‌పురా -అరోరా లీగల్ సైన్స్ అకాడమీ (బండ్ల గూడ), మలక్‌పేట్ -అంబర్‌పేట్ జిహెచ్‌ఎంసి ఇండోర్‌స్టేడియంలో జరగనున్నాయి.

సికింద్రాబాద్...

సికింద్రబాద్ పార్లమెంట్ స్థానంలోని ముషీరాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు దోమల్‌గూడలోని ఏవీ కాలేజీలో జరగనుంది. అలాగే అంబర్‌పేట్-నారాయణగూడలోని రాజా బహదూర్ వెంకట్‌రామిరెడ్డి కాలేజ్ ఫర్ ఉమెన్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ రెండు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు - యూసఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరగనున్నాయి. అలాగే సనత్‌నగర్-ఓయూ కామర్స్ కాలేజీ, నాంపల్లి - మాసబ్‌ట్యాంక్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్‌ఆర్ట్ కాలేజీలో జరగనుంది. సికింద్రాబాద్ -ప్రొఫెసర్ జి.రామిరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యూకేషన్ (ఓయూ)లో జరగనుంది.

తిరుమల శ్రీవేంకటేశ్వరుని దిశానిర్దేశం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రమణాచారి గౌరీశంకర్, గోవిందదాసు తదితరులు

భగవంతుడు ఎవరిపై ఎప్పుడు కరుణిస్తాడో తెలియదు
తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, ఐఎఎస్ విశ్రాంత అధికారి రమణాచారి

రవీంద్రభారతి, జూన్ 3 ప్రభాతవార్త : భగవంతుడు ఎవరిపై ఎప్పుడు ఎలా కన్నేస్తాడో కరుణిస్తాడో తెలియదని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, ఐఎఎస్ విశ్రాంత అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. సోమవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో టి.గౌరిశంకర్ సభాధ్యక్షతన గోవిందదాసు విరచిత తిరుమల శ్రీ వేంకటేశ్వరుని దిశానిర్దేశం స్వామివారి దివ్యలీలలు పుస్తకావిష్కరణోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. అలాగే ఆత్మీయ అతిథులు ఎన్.వి. ఎస్.ఎస్.ప్రభాకర్, డా. లక్ష్మణాచార్యులు, పుల్లగూర్ల సాయిరెడ్డి(గోవిందదాసు), లలితరాణి, సురేఖ తదితరులతో కలిసి తిరుమల శ్రీవేంకటేశ్వరుని దిశానిర్దేశం పుస్త కాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తూ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులను ఎలా కరుణిస్తాడో తెలుసుకోవడానికి 700 దివ్యలీలల ఈ పుస్తకమెంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. సభకుముందు రమాప్రభ బృందంచే భజగోవిందం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కీర్తనలు ఆద్యంతం ఆహూతులను తన్మయుల్ని చేసి భక్తిమార్గంలో పయనింపజేసింది.

అద్భుతంగా సాగిన 'జానపద గీత విహారం'

చిక్కడపల్లి, జూన్ 3 ప్రభాతవార్త: శోభా ఇంటర్నేషనల్ అకాడమి అధినేత్రి, గాయనీ శోభారాణి ఆధ్వర్యంలో మాష్టారు ఆశీస్సులతో 'మధుర గీతాలు' గాన కార్యక్రమం సోమవవారం రాత్రి ఆర్టిసిక్రాస్‌రోడ్స్‌లోని 'కళాభారతి' సిటీ కల్చరల్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్థాన గాయకులు అంబాళం శ్రీకాంత్, శ్రీనివాస్ మల్లాది, గోవింద్,కుమార్ తూములూరు, రామచంద్ర రావు, మల్లికార్జునరావు, రాజేంద్రప్రసాద్, సరోజ, శ్యామల దర్శనం, ఆర్.లక్ష్మి, డాక్టర్.ఉషశ్రీ, వసుధశ్రీ, కృష్ణజ్యోత్స్న, విజయలక్ష్మి, డాక్టర్ దమ్ము రాజేశ్వరి అద్భుతంగా గానం చేశారు. అనంతరం గాయనీ గాయకులను సత్కరించారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

యూసుఫ్‌గూడ, జూన్ 3, ప్రభాతవార్త : ప్రమాదంలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని లైన్స్‌క్లబ్ బంజార హిల్స్ అధ్యక్షులు లయన్ వెంకటరావు కెల్ల అన్నారు. ఆదివారం లైన్స్‌క్లబ్ బంజారహిల్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. వందమంది రక్తదానం చేయడం జరిగిందన్నారు. రీజియన్ చైర్ పర్సన్ లైన్ రోనంకి జగన్నాధం, సెక్రటరీ లైన్ ఎమ్.కైలాస్, కోశాధికారి లయన్ కె.శ్రీకాంత్ పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో ఘరానా మోసం
అధిక వడ్డీ పేరుతో రూ. 50 కోట్లు వసూలు.. నిందితుడి అరెస్ట్

నిందితుడు నాగరాజు

బోడుప్పల్, మే జూన్ 3 (ప్రభాతవార్త): మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బోడుప్పల్ రాఘవేంద్రనగర్ కాలనీలో రూ.50 కోట్ల ఘరానా మోసం వెలుగు చూసింది. అధిక వడ్డీ ఆశ చూపించి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు బాధితులు పేర్కొంటున్నారు. పోలీసులు కథనం ప్రకారం...రాఘవేంద్రనగర్ కాలనీలో నివసించే బాషెట్టి నాగరాజు కాలనీలో ఉండే వ్యక్తుల తోపాటు చుట్టుపక్కల కాలనీల ప్రజల నుండి డబ్బులు వసూలు చేసినట్లు తెలిపారు. రూ.10 వడ్డీ ఆశ చూపించి ఒక్కొక్కరి వద్ద రూ. 5 లక్షల నుండి 20 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలిపారు.డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతోపాటు బాధితులకు అందుబాటులోకి సైతం రాలేదు. బాధితులు నిందితుడి ఇంటిముందు ధర్నాకు దిగారు. పోలీసులు నాగరాజుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. కాలనీలో నివసించే వ్యక్తి కావడంతో నమ్మి డబ్బులు ఇచ్చామని తెలిపారు.

ఫిలింనగర్‌లో డ్రగ్స్ పట్టివేత.. నైజీరియన్ అరెస్ట్

హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త: డ్రగ్స్ అమ్ముతున్న విదేశీయుడిని ఫిలింనగర్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే, ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో మాదక ద్రవ్యాల రవాణాపై దృష్టి పెట్టిన పోలీసులు, ఫిలింనగర్ ప్రాంతంలో ఒక విదేశీయుడిని అరెస్ట్ చేసి 16 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు నైజీరియాకు చెందిన కాస్మోస్ ఊరఫ్ ఆండీగా పోలీసులు గుర్తించారు. నగరానికి చెందిన నలుగురు యువకులకు ఆండీ తరచూ డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు తెలుసుకున్నారు. నిందితుడిని స్టేషన్‌కు తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

హత్య - ఆత్మహత్య అనే కోణంలో దర్యాప్తు చేస్తున్న పోలీసులు

నేరేడ్‌మెట్ జూన్ 3 ప్రభాతవార్త:

ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.సీఐ సందీప్‌కుమార్, మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లారెడ్డి కాలనీ, కౌకూర్ జవహర్‌నగర్ ప్రాంతానికి చెందిన వ్యక్తితో మృతురాలు మాధవికి (34)కు 2007 సంవత్సరంలో వివాహం జరిగింది. వీరికి ముగ

సమయ పాలన పాటించని ఆర్టీసీ అధికారులు

గంటల తరబడి బస్టాండ్‌లో కూర్చోవాల్సిన పరిస్థితి

బంట్వారం, జూన్03 (ప్రభాతవార్త): గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించడంలో ఆర్టీసీ సరైన సమయపాలన పాటించడం లేదని మండల కేంద్రానికి చెందిన మైనారిటీ నాయకుడు ఖైరతా మియా పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... తాండూరు బస్ డిపోకు చెందిన డిఎం బస్సు సౌకర్యం కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. తమ గ్రామానికి తాండూరు నుండి బంట్వారం-జహీరాబాద్ వెళ్లే బస్సు సర్వీస్ ప్రతిరోజూ రెండు పర్యాయాలు నడుస్తుంది అన్నారు. అయితే ఈ బస్సును ప్రతిరోజు నడపడం లేదని చెప్పారు. ఒకరోజు వచ్చిందంటే మరొక రోజు రాకుండా ఉంటుందని, దీంతో ప్రతిరోజు వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఆదివారం ఉదయం రావాల్సిన బస్సు రాకపోవడంతో అనేక మంది ప్రయాణికులు బంట్వారం బస్టాండ్ లోని వేచి వేచి చూశారన్నారు. దీంతో గంటల తరబడి బస్టాండ్‌లో కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన చెప్పుకోచ్చారు. ఆర్టిసి బస్సును నమ్ముకుని ప్రయాణిద్దామని నమ్ముకుని వచ్చిన వారికి నిరాశ మిగులుతుందని చెప్పారు. దీంతో అటు ప్రభుత్వానికి, ఇటు ఆర్టీసీకి చెడు పేరు తెస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ విషయంలో డిపో మేనేజర్ గారికి మాట్లాడితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సరైన సమాధానం ఇవ్వడం లేదని దీని పై వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేస్తానని ఆయన చెప్పారు. ఇప్పటికైనా తాండూరు డిపో మేనేజర్ స్పందించి ఈ బస్ సర్వీస్‌ను ప్రతిరోజు రెండు ట్రిప్పులు నడిచేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోర్కారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న జడ్పీటిసి దశరథ్ నాయక్

కడ్తాల్, జూన్ 03 ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఢిల్లీ శ్రీను కుటుంబాన్ని గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ పరామర్శించారు. ఆదివారం సాయంత్రం ఢిల్లీ శ్రీను మృతి చెందాడన్న విషయం తెలియడంతో సోమవారం వెంటనే శ్రీను ఇంటికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీను కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ. 5 వేల ఆర్థిక సాయం అందించగా, కడ్తాల్ మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ రూ. 2 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు రాఘవేందర్, నాయకులు లాయక్ అలీ, మహేష్, యాదయ్య, వెంకటేష్, కుల పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

మైసిగండి మైసమ్మ ఆలయంలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు

కడ్తాల్,జూన్ 03 ప్రభాతవార్త : కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో మైసమ్మ దేవాలయాన్ని సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శాలువాతో సన్మానించి అమ్మవారి ఆశీస్సులు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు మన ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, అమ్మవారి దయతో అందరు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నానని తెలిపా రు. కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు, మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, నాయకులు కాలే మల్లయ్య, జైపాల్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, నరెందర్, వినోద్, మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, రఘు, కొండల్, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్, రమేష్‌నాయక్, మల్లేష్,కిషన్, యాదయ్య, భరత్, ఎస్సీ సెల్ పర్వతాపూల శేఖర్, బిసి సెల్ సైదులు, నాగిల్ల శివ,మల్లేష్, ఇమ్రాన్ బాబా, ఎన్ఎస్‌యుఐ శ్రీను నాయక్, మహేష్, రాహుల్‌తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన చిన్ననాటి గురువు

కేశంపేట, జూన్ 3 ప్రభాతవార్త: సమాజంలో పోలీసు వృత్తి అత్యంత బాధ్యతాయుతమైందని కేశంపేట ఎస్సై కుప్పగిరి లింగం అన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామరవీందర్‌రెడ్డి కేశంపేట ఎస్ఐగా పని చేస్తున్న లింగంను సోమవారం కేశంపేట పోలీస్‌స్టేషన్‌లో కలుసుకుని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠాలు చెప్పిన శిష్యులు సమాజంలో ఉన్నత స్థాయిలో కనిపించినప్పుడు ఆ గురువులకు అత్యంత సంతోషకరమైన టువంటి సందర్భం మరొకటి లేదని చెప్పారు. ఈ సందర్భంగా గురువైన డాక్టర్ రవీందర్‌రెడ్డి వెళ్లి సంతోషంగా శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై లింగం మాట్లాడుతూ తనకు చదువు చెప్పిన గురువు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఆపరేటర్లు

తలకొండపల్లి ఆపరేటర్ల ఔదార్యం

విద్యుత్ షాక్‌కు గురైన బాధితునికి రూ.26 వేల సాయం

తలకొండపల్లి, జూన్ 3 ప్రభాతవార్త : మండలంలోని వెల్జాల్ గ్రామ శివారు ప్రాంతంలో గత వారం రోజుల క్రితం కేబుల్ నెట్వర్క్‌పై కేబుల్ స్పైసర్‌గా పని చేస్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభంపైకి ఎక్కిన సమయంలో కరెంట్ షాక్ తగిలి మన్యం అనే యువకుడికి తీవ్ర గాయా లయ్యాయి. వెంటను చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలించి ప్రాణాలను కాపాడారు. తీవ్ర గాయాపాలైన వారి కుటుంబానికి తలకొండపల్లి మండలంలోని కేబుల్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆయా గ్రామాల కేబుల్ ఆపరేటర్స్ 26వేల రూపాయల ఆర్థిక సాయం బాధితుడికి అందజేశారు. గాయపడ్డ యవకునిది బాలానగర్ మండలంలోని చిన్నరేవెల్లి గ్రామానికి చెందిన యవకుడు. కానీ మన్యం జీవనోపాధి కోసం గత ఆరు సంవత్సరాలుగా తలకొండపల్లి మిడ్జిల్ మండలాల పరిధిలోని ఆయా గ్రామాలలో కేబుల్ నెట్వర్క్ పై విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక సాయం అందించిన వారిలో వెల్జాల్ ఎమ్మెస్ ఓ ఆంజనేయులు కందుకూరు ఎమ్మెస్ ఓ ఆంజనేయులు తలకొండపల్లి మిడ్జిల్ ఆపరేటర్లు చంద్రకుమార్ రాజశేఖర్ సాయిబాబా తిరుపతయ్య గౌడ్ లక్ష్మీనారాయణ ఎండి రహీం రవి శ్రీను శ్రవణ్ కుమార్ తిరుపతయ్య మల్లేష్ అశోక్ తిరుపతయ్య గుప్తా తదితరులున్నారు.

ఇంటి నిర్మాణం కోసం స్టీల్, సిమెంట్ అందజేత

తలకొండపల్లి, జూన్ 3 ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో జంగాల చిన్న పెంటయ్యకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా సోమవారం నిరపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తనట్రస్టు ద్వారా స్టీల్ సిమెంట్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గారికి ధన్యవాదాలు తెలిపారు. దశరథ రవికుమార్ నర్సింహా వెంకటేష్‌యా దవ్ రాములు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలి

తలకొండపల్లి, జూన్ 3 ప్రభాతవార్త : పడకల్ గ్రామంలోని సోమవారం ఓంశ్రీ సాయి ట్రేడర్స్ మరియు శివ ట్రేడర్స్ శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ విత్తన షాపులను తనిఖీ చేయడం జరి గింది. రైతులకు నాణ్యమైన విత్తనాలను అం దుబాటులో ఉంచాలని మరియు విత్తనాలు విక్రయించేటప్పుడు రసీదు కచ్చితంగా ఇవ్వా లని స్టాక్ బోర్డు బిల్ బుక్ ఇన్వాయిస్ స్టాట్ రిజిస్టర్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు డీలర్లు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు: ఏడీఏ రాజారత్నం

కొందుర్గు, జూన్ 3, (ప్రభాతవార్త) : రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని షాద్‌నగర్ వ్యవసాయ సహాయ సంచాలకులు రాజారత్నం డీలర్లను హెచ్చరించారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో పలు ఎరువుల దుకాణాలను స్థానిక వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖలతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కంపెనీల విత్తనాలు ప్యాకెట్లను పరిశీలించారు. బిల్లుపుస్తకాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ గుర్తింపు లేని విత్తనాలను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. విత్తనాలు నాటిన తర్వాత ఖాళీ ప్యాకెట్లను పంట దిగుబడి వచ్చే వరకు జాగ్రత్తగా భద్రపర్చాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ శిరీష, ఆర్ఐ శివకుమార్, సబ్ ఇన్స్పెక్టర్ జె.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి గెలుపుతో రాష్ట్ర వ్యాప్త గుర్తింపు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, అభిమానులతో కలిసి సంబరాలు చేసుకుంటున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

షాద్‌నగర్, జూన్ 3, (ప్రభాతవార్త) : మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన నవీన్‌రెడ్డి ఒక్క గెలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించారు. కష్టకాలంలో ఉన్న పార్టీకి తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన రోజే గెలుపు రుచి తగలడంతో నవీన్‌రెడ్డి పేరు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయంశమైంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇలాకలో... బీఆర్ఎస్ తడాఖా... చూపిందని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాడిన తరువాత మొట్ట మొదటి ఎన్నికల్లోనే ఆ పార్టీకి అపజయం కావడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లో నూతనోత్సహం వచ్చినట్లు అయిందని పలువురు నాయకులు వాపోతున్నారు. ఏదిఏమైనా ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకొని అందరి చేత ఔరా అనిపించడం విశేషం.

నాణ్యమైన ఎరువులు, విత్తనాలను విక్రయించాలి : ఎఓ అనురాధ

బొంరాస్‌పేట్,జూన్3,ప్రభాతవార్త : బొంరాస్‌పేట్ మండల వ్యవసాయ అధికారి అనురాధ,ఎస్ఐ రాహుఫ్ ఉమ్మడి మండల పరిధిలోని ఎరువులు, విత్తనాల దుకాణాదారులు రైతులకు నాణ్యమైన ఎరు వులు,విత్తనాలను విక్రయించాలని యాజమానులకు సూచించారు.బాపల్లితాండ,నాగిరెడ్డిపల్లి, తుంకిమెట్ల,బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో ఉన్న ఎరువుల దుకాణాలను పరిశీలించారు. విత్తనాలు,ఎరువులకు సంబంధించిన అమ్మకం కొనుగోలు స్టాక్ రిజిస్టర్ల వారు పరిశీలించారు.రైతులకు విత్తనాలకు సంబంధించిన బిల్లులను తప్పకుండా అందించాలి.సంచులలో ఉండే లూజ్ విత్తనాలను రైతులకు అమ్మినట్లు తెలిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రైతులు కూడా విత్తనాల కొనుగోలులో అవసరమైన జాత్రలు తీసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఈఓ రేణుక తదితరులు పాల్గొన్నారు.

తుంకిమెట్లలో బస్సుషెల్టర్ నిర్మించండి

బొంరాస్‌పేట్,జూన్3,ప్రభాతవార్త : హైదారాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై ఉన్న తుంకిమెట్ల గ్రామంలో ప్రయాణికుల కోసం ఒక బస్సు షెల్టర్‌ను నిర్మించాలని గ్రామయువకులు,పట్లోళ్ళ రాఘవేందర్‌రెడ్డి కోరారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తుంకిమెట్ల గ్రామం నుండి వివిధ ప్రాంతాలకు ప్రతిరోజు వందల సంఖ్యలో ప్రయాణికులు తమ ప్రయాణాలను కొనసాగిస్తుంటారు. ఇలాంటి సమయంలో కూర్చునేందుకు బస్సు షెల్లర్ లేకపోవడంతో ఎండకు,వానకు రోడ్డుపైన గంటల తరబడి నిలబడి అనేక ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని ఇప్పటికై ఉన్నత అధికారులు స్పందించి ప్రయాణికులకు ఇబ్బందులులేకుండా బస్సు షెల్లర్‌ను ఏర్పాటు చేయాలని వారు కోరారు.అ శేఖరాచారి,వెంకట్‌రాములు,శ్రీనివాస్‌రావు,మల్లికార్జున్ పాల్గొన్నారు.

కొర్రెములకు ఆర్టీసీ బస్సు సర్వీస్ సేవలు అందించడం హర్షణీయం: ఎంపీటీసీ

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 3, ప్రభాత వార్త: కొర్రెముల గ్రామానికి ఆర్టీసీ బస్సు సేవలు పున:ప్రారంభించడం హర్షం వ్యక్తం చేస్తున్నామని ఎంపీటీసీ బోడ్డువినోదనాగార్జున అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెములలో సోమవారం చెంగిచెర్ల ఆర్టీసీ డిపో వారు ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను డిపో మేనేజర్ కవితతో కలిసి గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ గ్రామానికి గతంలో రాకపోకలు సాగించిన ఆర్టీసీ బస్సులు ఆదాయలేమి కారణంగా నిలిపివేశారని అన్నారు. తిరిగి చెంగిచెర్ల ఆర్టీసీ డిపో వారు కొర్రెముల నుండి సికింద్రాబాద్, కోఠి రూట్లలో నాలుగు బస్సులు దాదాపు 20 ట్రిప్పులు రాకపోకలు సాగించడం పట్ల ఆర్టీసీవారికి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎంపీటీసీ తెలిపారు. ఆర్టీసీ బస్సులు ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న ఉచిత బస్ సేవలను సద్వినియోగం చేసుకుంటారని అన్నారు. ఆర్టీసీ బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలుతో పాటు స్థానిక నాయకులు పల్లె బాబురావు, తరుణి మహేంద్రాచారీ, గుమ్మడివెల్లి బాస్కర్, దయ్యాల ఆంజనేయులు, మాటూరి రవి, ఉడుగుల సత్యనారాయణ, కొప్పుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రైతులు సంఘటితమైనప్పుడే సమస్యల పరిష్కారం

-భారతీయ కిసాన్ సంఘం అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్

భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న నాయకులు

షాబాద్, జూన్ 3, ప్రభాతవార్త : రైతు సమస్యలు పరిష్కారానికి అందరూ సంఘటితం కావాలని భారతీయ కిసాన్ సంఘం అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్ అన్నారు. సోమవారం షాబాద్ రైతువేదికలో భారతీయ కిసాన్ సంఘం రైతు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులందరూ పార్టీలకతీతంగా ఏకమైనప్పుడే తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు వీలుంటుందన్నారు. షాబాద్ మండలంలో భారతీయ కిసాన్ సంఘం పటిష్టంగా ఉందని, రైతు సమస్యలు పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు ముందుంటుందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవంతో, తక్కువ ధరలకే రైతులు మిల్లర్లకు అమ్ముకుని నష్టపోయారన్నారు.

బీటీ పత్తి సాగు చేయడం నేరం....

బీటీ పత్తి సాగు చేయడం నేరమని మండల వ్యవసాయాధికారి వెంకటేశం తెలిపారు. సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.... గత సంవత్సరం మండలంలో బీటీ పత్తి సాగుచేసిన రైతులపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. అలాగే విత్తనాలు అమ్మే డీలర్ సైతం ఆదేశాలు జారీ చేశామన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఈవో సోనిశ్రీ, జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణరెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు చంద్రబాబు, ఆయా గ్రామాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మృతుడి కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సహాయం చేస్తున్న దృశ్యం

కడ్తాల్, జూన్ 03 ప్రభాతవార్త : కడ్తాల్ పట్టణ కేంద్రంలోని బిసి కాలనీలో 5వ వార్డుకు చెందిన ఢిల్లీ శ్రీను ముదిరాజ్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించిన నేపథ్యంలో మృతదేహానికి పూలమాలలతో నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యానిస్తూ ఆర్థిక సహాయంలో భాగంగా రూ. 5 వేల ఆర్థిక సహాయం రంగారెడ్డి జిల్లా ఎంపిటిసి ఫోరమ్ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా గూడూరు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మృతుడి కీ.శే. ఢిల్లీ శ్రీను ముదిరాజ్ చిన్న వయసులోనే తుదిశ్వాస విడవడం బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ఎవరు అధైర్యపడవద్దని, ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ కుటుంబ సభ్యులందరికి మనోధైర్యం చెబుతూ అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు. అలాగే మీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండ ఉంటుందని ప్రభుత్వ పరంగా కూడా అన్ని విధాలుగా ఆదుకుంటామని ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బిచ్యనాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు జాంగిర్‌బాబా, కేశని బుచ్చయ్య, పిప్పళ్ల యాదయ్య, క్యామ శేఖర్, మిగడి జంగయ్య, చెన్నమోని కృష్ణ, బాలరాజు, వెంకటేష్, బాలయ్య, క్యామ రాజేష్, బోళ్లశ్రీను, బోసు రవి, శ్రీకాంత్, మహేష్, సురేష్, భానుకిరణ్, నరేష్, శ్రీశైలం, మణికిరణ్, కులపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎస్సి, ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యకు సన్మానం

దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), జూన్ 3, ప్రభాతవార్త: హైదరాబాద్ కేంద్రంలో కూకట్పల్లిలో తెలంగాణ గ్యాస్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అక్బర్‌పేటభూంపల్లి మండలానికి చెందిన రాష్ట్ర ఎస్సి, ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యను ఘనంగా సన్మానించారు. అనంతరం శాలువతో సత్కరించారు. వీరి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ డీలర్ల సభ్యులు ఉన్నారు.

జోగులాంబను దర్శించుకున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

అమ్మవారి దీవెనలు అందుకున్న జనసేనకుడు

నందిగామ,జూన్ 3 ప్రభాతవార్త: సంచలనాత్మక రాజకీయాలకు తెరలేపడంతో ఆపర చాణక్యుడుగా పేరొందిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగారకుంట నవీన్ కుమార్‌రెడ్డి లక్ష్మీదంపతులు అలంపూర్ జోగులాంబ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి మాట్లాడుతూ జగత్‌జనని లోకమాత ఆదిపరాశక్తి అమ్మవారి ఆశీస్సులు అభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కరువు జిల్లాగా వలసల జిల్లాగా ఆకలి కేకల నిరుద్యోగ జిల్లాగా పేరుగాంచిన వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురవాలని అందరికీ సంపూర్ణ ఆరోగ్యంతోపాటు సిరిసంపదలు సుఖసంతో షాలు ఇవ్వాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ వెంట బిఆర్ఎస్ యువ నాయకులు తుప్పర రవి, శివాచారి సాగర్ రమేష్ గౌడ్ గణేష్ గౌడ్‌తోపాటు కుటుంబ సభ్యులు నాయకులు అభిమానులు తదితర్లు ఉన్నారు.

లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి విరాళం

ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గుప్తాకు చెక్కును అందజేస్తున్న డిసిసిబి చైర్మన్ సత్తయ్య

యాచారం జూన్3,ప్రభాతవార్త : యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి యంజాల వాస్తవ్యులు జిల్లా సహకార సంఘం చైర్మన్ కొత్త కర్మ సత్తయ్య గౌడ్ ఐదు లక్షల 11వేల 113 రూపాయలు విరాళంగా సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ...ఆలయాల పునర్ నిర్మాణంతో గ్రామాలలో ప్రకృతి వైపరీత్యాలు రాకుండా సిరిసంపదలు కలుగుతాయని మానవ సమగ్ర అభివృద్ధి పథంలో నడుస్తారని ఆధ్యాత్మిక చింతనతో ఎంతో మెరుగైన వృద్ధి జరుగుతుందని గుర్తు చేశారు. ఆధ్యాత్మిక చింతనతో మనోవికాసం కలుగుతుందన్నారు.మొండి గౌరెల్లి లక్ష్మీనరసింహ స్వావమి ఎంతో శ్రేష్టమైన నమ్మకం గల కోరిన మొక్కలు తీర్చే దేవుడని ఆయన పేర్కొన్నారు.

ఉపాధిహామీ పనుల్లో బయటపడ్డ పురాతన విగ్రహం

తవ్వకాల్లో వెలువడిన పురాతన విగ్రహం

యాచారం జూన్3,ప్రభాతవార్త : మహత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు నిర్వహిస్తుండగా భూవమి చదును చేస్తున్నప్పుడు పురాతన విగ్రహం లభమైన సంఘటన యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి రెవెన్యూలో గల భూమిలో అతిపూరతనమైన విగ్రహం సోమవారం లభిమైనది. స్థానికులు తెలిపి న వివరాల ప్రకారం...మండల పరిధిలోని నల్లవెల్లి బుగ్గ గుట్ట శ్రీ రామచంద్ర ఆలయం సమీపంలో గల వ్యవసాయ పొలంలో మహత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాలలో భూమి చదును చేస్తుండగా విగ్రహాలు లభమైనట్లు పేర్కొన్నారు.కొందరు శ్రీరామచంద్రుని విగ్రహం అని మరికొందరు అమ్మవారి సంబంధించినదని పేర్కొన్నారు.స్థానికులు తహసీల్దార్ కార్యాలయంలో రెవె న్యూ ఆఫీసర్లకు తెలియజేయగా వారు సంబంధిత పురావస్తు శాఖ వారికి సమా చారం ఇచ్చినట్లు తెలిపారు.దీంతో గ్రామంలో ప్రజలు చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా విచ్చేసి విగ్రహాన్ని తిలకించి వెళ్లున్నారు.మరికొందరు మరికొందరు పూజలు కూడా చేస్తున్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందిస్తున్న తిరుపతిరెడ్డి

కొడంగల్,జూన్ 3ప్రభాతవార్త అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసా ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సహకారంతో నిమ్స్‌లో చికిత్స పొందుతున్న వారికి సోమవారం లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్(ఎల్ఓసీ) చెక్కులను ఆయన అందజేశారు.కొడంగల్ మండలంలోని బూల్కాపూర్ గ్రామానికి చెందిన అనిశమ్మ కుటుంబ సభ్యులకు రూ.2,80,000,అలాగే కొత్తపల్లి మండలంలోని నిడ్జింత గ్రామానికి చెందిన భీంరెడ్డి కుటుంబ సభ్యులకు రూ.1,30,000,కోస్గీ పట్టణానికి చెందిన ఇమ్రాన్ బంధువులు షేక్ అబ్దుల్లా కుటుంబ సభ్యులకు రూ.1,15,000 ఎల్ఓసీని అందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పేదలకు కార్పోరేట్ స్థాయిలో వూద్యం అందించాలనే సుద్దేశ్యంతో సీఎం రేవంత్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా సహకారం అందిస్తున్నారని తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

దుబ్బాక, జూన్ 3, ప్రభాతవార్త: గుర్తు తెలియని ద్విచక్ర వాహనం సైకిల్‌ని ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన దుబ్బాక పట్టణంలో లచ్చపేట వార్డులో సోమవారం జరిగింది. దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఇదే వార్డుకి చెందిన గూడూరి గంగయ్య(65) రెండు పడకల ఇండ్లలో తమ కుటుంబ సభ్యులతో కలసి ఉండేవాడు. కూలీ పని చేసుకుంటు కుటుంబాన్ని పోషించేవాడు. కూలీ పని నిమ్మితం లచ్చపేటలోని రెండు పడకల ఇండ్ల నుండి ప్రధాన రహద

ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న జంపన ప్రతాప్

సమస్యల పరిష్కారానికి కృషి : జంపన ప్రతాప్

కంటోన్మెంట్, జూన్ 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్‌లోని వివిధ ప్రాంతాల్లో సమస్యలను తన దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. సోమవారం ఆయన 1వ వార్డులోని బోయిన్‌పల్లి కృష్ణారెడ్డి కాలనీ, జయనగర్, న్యూసిటీ కాలనీ ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. కాలనీల్లో విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను నరికి ఇండ్ల ముందు వేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తాగునీటిలో మురుగునీరు కలుషితం అవుతుందని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. సమస్యలను బోర్డు అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారం అయ్యేవిధంగా కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో బస్తీ నాయకులు నిజాముద్దీన్, నాగేశ్వర్ రావ్, బాబురావ్, షిరాజ్, చౌకత్, ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ చేపట్టిన ఉద్యమంతోనే తెలంగాణ వచ్చింది

రెజిమెంటల్ బజార్‌లో బిఆర్ఎస్ జెండాను ఎగరవేస్తున్న తెలంగాణ ఉద్యమ నేత నరిస్సింహముదిరాజ్ తదితరులు

కంటోన్మెంట్, జూన్ 3 ప్రభాతవార్త: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రెజిమెంటల్ బజార్‌లోని శ్రీగండి మైసమ్మ దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ జెండాను తెలంగాణ ఉద్యమనేత, జిహెచ్ఎంసి మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నరిస్సింహముదిరాజ్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకులు, బిఆర్ఎస్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేపట్టిన పోరాట ఫలితంగానే రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కె.అశోక్, బత్తుల నారాయణ, మురళీ యాదవ్,ప్రవీణ్, సనాది శ్రీను, సందీప్, రాము, గణేశ్, పరశరామ్, రవి, జోడి బ్రదర్స్ పాల్గొన్నారు.

బోధనేతర ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ఇన్‌చార్జ్ వైస్ చాన్స్‌లర్ దాన కిషోర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న బోధనేతర ఉద్యోగ సంఘాల నేతలు

తార్నాక, జూన్ 3 ప్రభాతవార్త : అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలనికోరుతూ ఒయు బోధనేతర ఉద్యోగ సంఘాల నేతలు సోమవారం ఒయూ ఇంచార్జ్ వైస్ చాన్స్‌లర్ దాన కిషోర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. 2001 నుంచి ఆగస్టు 2024 వరకు నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్, సెప్టెంబర్ 2021 తరువాత నియమితులైన ఉద్యోగులకు సీపిఎస్ అమలు చేయాలని వినతిపత్రంలో కోరారు. అదేవిధంగా పెండింగ్‌లోఉన్న చార్జ్ అలవెన్స్, టైం బార్ ఆర్డర్స్, బోధనేతర ఉద్యోగుల పదవుల్లో టీచర్లను నియమించవద్దని పేర్కొన్నారు. యూనివర్సిటీ ఆక్ట్ ప్రకారం అడ్మినిస్ట్రేషన్ పొజిషన్‌ల్లో నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించి పదోన్నతిని కల్పించాలని విసిని వారు కోరారు. రెమ్యూనరేషన్ స్ట్రీమ్‌లైన్ చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. టీచింగ్, నాన్ టిచింగ్ మధ్య ఒకే రకమైన సర్వీసెస్ కండీషన్స్‌ను అమలుచేయాలని, ఒపిఎస్, సీపీఎస్‌ను అమలుచేసే విధంగా చూడాలని వారు విసిని కోరారు. అందుకు విసి సానుకూలంగా స్పందించారని చెప్పారు.

'కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలి'

కార్మిక నేత చింతల నాగరాజును కలిసిన కార్మికులు

నిజాంపేట్, జూన్ 3, ప్రభాతవార్త : జీడిమెట్ల పారిశ్రామిక వాడలో కొన్ని కంపెనీల కార్మికులు కార్మిక నేత చింతల నాగరాజును సోమవారం తన నివాసంలో కలవడం జరిగింది. కొన్ని కంపెనీలలో యాజమాన్యాలు ఈఎస్ఐ, పీఎఫ్, కనీస వేతనాలు ఇవ్వటం లేదని కార్మికులు నాగరాజుకు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ముందుగా కార్మికులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులు కంపెనీలలో ఈఎస్ఐ, పీఎఫ్, కనీస వేతనం కోసం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ డిసిఎల్ ప్రమోద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికులకు మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మీ, రాము, అంజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ హయాంలోనే పాతబస్తీ అభివృద్ధి

బిఆర్ఎస్ నాయకులు మీర్ ఇనాయత్ అలీ

చార్మినార్, జూన్ 3 ప్రభాతవార్త : బిఆర్ఎస్ హయాంలోనే పాతబస్తీ అన్నిరంగాల్లోనూ అభివృద్ధి సాధించిందని బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి మీర్ ఇనాయత్ అలీ బాక్రీ అన్నారు. బహదూర్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ వింగ్ ఇంఛార్జి సాయి కిరణ్ ఆధ్వర్యంలో సోమవారం కిషన్ బాగ్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఇనాయత్ అలీ బాక్రీ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురు వేశారు.ఈ సందర్భంగా బహదూర్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ వింగ్ ఇంఛార్జీ సాయి కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుంతని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అహ్మద్, చాంద్ ఖాన్, రషీద్, యూసుఫ్, రెహానా, సైదా ఖైసర్,అక్రమ్‌లు పాల్గొన్నారు.

కూలిన సెల్లార్ గోడ... ఇరుక్కున్న కార్మికుడు

పేట్ బషీరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త

ఓ పాత అపార్ట్‌మెంట్ సెల్లార్‌గోడ కూలి ఓ కార్మికుడు గోడ కింద ఇరుక్కొని విపరీతంగా ఆర్తనాదాలు పెడుతున్నాడు. ఈ సంఘటన కుత్బుల్లాపూర్ సర్కిల్ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని శ్రీ నిలయ ఎన్‌క్లేవ్‌లోని సాయిరాం బృందావన్ అపార్ట్‌మెంట్‌లో సోమవారం చోటు చేసుకుంది. ఉదయం సుమారు 11:45 గంటలకు 5 మంది కార్మికులు సదరు గోడ పక్కనే మరో గోడ నిర్మించేందుకు తవ్వుతున్న నేపథ్యంలో సెల్లార్ గోడ ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో అక్కడే పనిచేస్తున్న మహబూబ్‌బాద్ జిల్లాలోని పూర్వి మండలం, నేరేడు గ్రామంలోని కాకుల బొడ్‌తండకు చెందిన బానోత్ రెడ్డి(35) కాళ్లపై గోడపడి ఇరుక్కుపోయాడు. అతడితో పాటు ఉన్న నలుగురు తోటి కార్మికులు గోడ కూలిన విషయాన్ని గమనించి అప్రమత్తమై తప్పించుకొని బానోత్ రెడ్డిని లాగేందుకు ప్రయత్నించిన ఫలితం లేకపోయింది. దీంతో సమాచారం అందుకున్న జిహెచ్ఎంసి, డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ అధికారులు సిబ్బంది అక్కడకు చేరుకొని సహాయక చర్యలు చేపడతున్నారు. ఉదయం 11:45 గంటలకు సంఘటన చోటు చేసుకున్న సాయంత్రం 5:30 గంటల వరకు బానోత్‌రెడ్డి శిధిలాల కిందనే ఉండడంతో తీవ్ర వేదనతో ఆర్తనాదాలు చేస్తుండడం అక్కడ అందరిని కలిచివేసింది. బాధితున్ని బయటికి తీసేందుకు ఓ పక్క సహాయక చర్యలు చేస్తుండగానే 108 వైద్య బృందం అక్కడే బాధితుడికి సెలైన్, ఆక్సిజన్ పెట్టి చికిత్సను అందిస్తున్నారు. బాధితుడు కాళ్లు కూలిన గోడ శిధిలాల క్రిందే ఉండిపోవడంతో అతనిని బయటికి తీసే వరకు కాళ్ళ పరిస్థితి ఏమిటనే విషయం చెప్పలేకుండా ఉంది.

సెల్లార్‌లో ఇరుకున్న బానోత్ రెడ్డి



మిఠాయిలు పంపిణీ చేస్తూ సంబురాలు జరుపుకుంటున్న బిజెపి శ్రేణులు

నరేంద్రమోది విజయం సాధించాలని

మైసమ్మ ఆలయంలో బిజెపి శ్రేణులు పూజలు

హైదరాబాద్, జూన్ 3 ప్రభాతవార్త: లోక్‌సభ ఎన్నికల్లో విజయం ఎన్డీయే కూటమిదేనని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించిన సందర్భంగా సీనియర్ బిజేపీ నాయకులు చింత శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం బిజేపీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. గోల్కొండ డివిజన్‌లో పరిధిలోని జైస్వాల్ గార్డెన్ లోగల శ్రీమైసమ్మ దేవాలయంలో 101 కొబ్బరికాయలను అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతల శ్రీనివాస్‌ముదిరాజ్ మాట్లాడుతూ మూడోసారి నరేంద్ర మోది ప్రధాని కావాలని, 400 సీట్లతో పాటు రాష్ట్రంలో డబుల్ డిజిట్ నెంబర్‌లో బిజేపీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోది 10 సంవత్సరాల పాలనలో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు పరిచి కోట్లాది ప్రజల మన్నలను అందుకున్నారని, దేశాన్ని విశ్వ విఖ్యాతం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట్ అసెంబ్లీ నియోజక వర్గం బిజేపీ ఓబీసీ మోర్చ జాయింట్ సెక్రటరీ ఎం. అనిల్ చారి,నాయకులు దిలీప్ శర్మ, అనూప్, వినోధ్, కె. శ్రీధర్, జి.రాములు యాదవ్, పి.శ్రీహరి చారి, టి.నాని, పి.రామస్వామి, ఎం.గణేష్ గౌడ్, నర్సింగ్, ఎ.నరేష్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ పథకం అమలులో

అవకతవకలపై సిబిఐ విచారణకు ఆదేశించాలి

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

మాట్లాడుతున్న సాయిబాబా

ముషీరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త: గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అవకతవకలపై సీబీఐ విచారణకు ఆదేశించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. సోమవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గొర్రెల పంపిణీ పథకంలో 700 కోట్ల రూపాయలు అవినీతి జరిగినట్లు అవినీతి నిరోధక శాఖ అధికారులు తేల్చటమే కాకుండా పశుసంవర్ధక శాఖ మాజీ ఎండీతో పాటు అప్పటి పశుసంవర్ధక శాఖా మంత్రి ఓఎస్‌డి కళ్యాణ్ కుమార్‌ను కూడా కీలక నిందితులుగా అరెస్ట్ చేశారని గుర్తుచేశారు. ఈ కేసులో అప్పటి పశుసంవర్ధకశాఖా మంత్రిపై కూడా పలు సందేహాలు వెల్లువెత్తుతున్నాయి కాబట్టి తక్షణమే నిష్పక్షపాతంగా విచారణ జరిపించి మాజీ మంత్రి ప్రమేయం ఎంత ఉందో తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, కిరణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

కెపిహెచ్‌బి ఎస్‌బిఐలో దొంగలు

లాకర్ తెరుచుకోకపోవడంతో విఫలయత్నం

హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త: కుకట్‌పల్లిలోని బ్యాంకులో దొంగలు చొరబడ్డారు. హౌసింగ్ బోర్డు ప్రాంతంలో గల ఎస్‌బీఐ బ్యాంకుకు కన్నం వేయాలని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం అర్ధరాత్రి సమయంలో యత్నించారు. బ్యాంక్ బిల్డింగ్ కిటికీలకు ఉన్న ఇనుప గ్రిల్స్ తొలగించి లోపలికి ప్రవేశించిన దొంగలు వెల్డింగ్ గ్యాస్ కట్టర్‌తో డబ్బులున్న లాకర్‌ను తెరిచే ప్రయత్నం చేశారు. కాని వారి ప్రయత్నం విఫలమయింది. ఎంత శ్రమ పడినా లాకర్ తెరుచుకోకపోవడంతో దుండుగల సమయం లేక అక్కడి నుంచి తప్పించుకుని పారిపోయారు. తెల్లవారాకా బ్యాంకుకొచ్చిన సిబ్బంది దొంగలు వచ్చిన విషయాన్ని పసిగట్టి స్థానిక పోలీసులకు సమాచారమందించారు. దాంతో ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ట్రోఫీతో గెలుపొందిన సూపర్ క్లస్టర్ టీం

ముగిసిన హైదరాబాద్ సూపర్ లీగ్ ఫుట్‌బాల్ టోర్నీ

విజేతగా నిలిచిన సూపర్ క్లస్టర్స్ జట్టు

హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త: హైదరాబాద్ సూపర్ లీగ్ 8వ సీజన్ ముగిసింది. శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సి, హైదరాబాద్ లిటిల్ స్టార్స్ సాకర్ అకాడమీ ఆధ్వర్యంలో లియో 11 వేదికగా నిర్వహించిన ఈలీగ్ ఫుట్‌బాల్ ఔత్సాహికులను విశేషంగా ఆకర్షించింది. మే12నుంచి జూన్ 2వరకు సాగిన పోరులో పన్నెండు జట్లు పోరాడాయి. ఫైనల్స్ మ్యాచ్‌లో సూపర్ క్లస్టర్స్ జట్టు 1-0 ఆధిక్యంతో గ్లాడిటర్ ఎఫ్‌సి జట్టుపై గెలుపొంది ట్రోఫీని చేజిక్కించుకుంది. ఈఫైనల్‌లో రెండుజట్లు హోరాహోరిగా పోరాట స్ఫూర్తిని ప్రదర్శించాయి. ముఖ్యంగా ఈలీగ్ ముఖ్య ఉద్దేశ్యం తెలంగాణలో యువతకు ఫుట్‌బాల్ అవకాశాలను మరింతగా పెంచడమే. శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సి రిజర్వ్‌డ్ కోచ్‌గా మిస్టర్ షఫీక్ మహమ్మద్ ప్రోత్సాహం సహా పలువురు విశిష్ట వ్యక్తులనుంచి లీగ్‌కు మద్దతు లభించిందని నిర్వాహకులు తెలిపారు.

19న నగరంలో "హిందూ సమ్మేళనం "

పోస్టర్ ఆవిష్కరిస్తున్న విజయశంకరస్వామి, సాధు త్రినాథదాస్ తదితరులు

హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త: విద్వేషం, అసహనం, అసమానత్వం, సంకుచితత్వం లాంటివేవీ హిందూ తాత్వికతతలో లేవని-సహిష్ణుత, శాంతి యుత సహజీవణమే హిందూ ఆచరణ అని అన్న మయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకర స్వామి అన్నారు.సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జూన్ 19న అన్నమయ్య జన్మదినం సందర్భంగా బిర్లా టెంపుల్ భాస్కర్ ఆడిటోరియంలో నిర్వహించే "ద్వేషం , అసమానత్వాలకి వ్యతికేంగా హిందూమతం "అనే అంశంపై జరగనున్న సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయశంకర స్వామి మాట్లాడుతూ ఎంతోవిశ్రాల భావన కలిగిన హిందూ మతాన్ని ఒక సంకుచిత చక్రంలో ఇరికించి చూపాలనుకోవడం హేమమైన చర్య అన్నారు. హెచ్‌పిఇ అధ్యక్షులు సాధు త్రినాథదాస్ మాట్లాడుతూ బహుళత్వం, ఏకత్వభావన హిందూమతం జీవనాడి అన్నారు. సనాతనమని చెప్పే హిందూమతం -వివిధ విశ్వాసాలు, జీవన విధానాల సహజీవనంతో కూడిన ఒక విశాలమైన వ్యవస్థ అన్నారు. వివిధ మతాల్లో ఉన్నట్లుగానే హిందూమతంలోనూ ఎన్నో దురాచారాలు, లోపాలున్నాయని ,వాటిని సరిదిద్ది సంస్కరించుకోవడానికి ఎన్నో ఉద్యమాలు హిందూమతంలో అనాదిగా సాగుతూనే ఉన్నాయన్నారు. ఈసమావేశంలో జైభారత్ జంటనగరాల సమన్వయ కర్త బిఆర్ ప్రసాద్, విజయ్‌రెడ్డి, బాలకృష్ణానంద స్వామి, బిర్లామందిర్ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

హృదయ సంబంధ వ్యాధుల పట్ల అవగాహన

చిక్కడపల్లి, జూన్ 3 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు హృదయ సంబంధ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండడంతో పాటు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనాఉందని, ప్రముఖ హృదయ వైద్యులు, గుండెమార్పిడి చికిత్స నిపుణులు, పద్మశ్రీ అవార్డుగ్రహీత డాక్టర్ అల గోపాలకృష్ణ గోఖలే అన్నారు. సోమవారం చిక్కడపల్లిలో ఏర్పాటు చేసిన హృదయ సంబంధ వ్యాధుల పై జరిగిన అవగాహన సదస్సులో డాక్టర్ గోఖలే ప్రసంగించారు. ఓపెన్‌హార్ట్ సర్జరీలో అనేక మార్పులు వచ్చాయనని, రోగి ఎలాంటటి ఇబ్బందులు పగకుండా రోబోటిక్ ఓపెన్ హార్ట్ సర్జరీ చేయడం వల్ల మంచి ఫలితాలు లభిస్తున్నాయన్నారు. ఫలితంగా రోగికి రక్తం వృధాగా పోకుండా, ఎలాంటి ఇన్‌ఫెక్షన్‌లు కూడా వచ్చే అవకాశం ఉండదన్నారు. గతంలో ఓపెన్‌హార్ట్ సర్జరీ అంటే అధిక సమయం పట్టడంతో పాటు, రోగులు ఇబ్బందులు పడేవారని, ప్రస్తుతం రోబోటిక్ సర్జరీ ద్వారా మేలు జరిగే అవకాశం ఉంటుందన్నారు.

నిందితుడితోపాటు స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌తో పోలీసులు

డ్రగ్స్ విక్రయిస్తున్న యువకుడి అరెస్ట్

కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 3, ప్రభాతవార్త : ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి బీటెక్ చదువుతున్న యువకుడు డ్రగ్స్ విక్రయిస్తూ బాలా నగర్ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడిన సంఘటన వెలుగులోకి వచ్చింది. పక్కా సమాచారం మేరకు కూకట్‌పల్లి వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ ప్రాంతంలో డ్రగ్స్ అమ్మకాలు జరుపుతుండగా షేక్ ఫరూక్ అనే యువకుడిని ఆదివారం ఎక్సైజ్‌సీఐ టి.శ్రీధర్,ఎస్ఐ ఎస్.రఘు, సిబ్బంది పట్టుకున్నారు. నిందితుడిని పట్టుకొని అతడి వద్ద 4.1 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. షేక్ ఫరూక్‌ను అరెస్టు చేసి జెఎఫ్‌సిఎం కోర్టు ముందు హాజరు పరిచినట్లు ఎస్‌ఓటి సీఐ శ్రీధర్ తెలిపారు. షేక్ ఫరూక్(23) చెన్నెయ్‌లో బీటెక్ చదువుతున్న సమయంలో ఏర్పడిన ఆర్థిక ఇబ్బందులను అధిగమించ డానికి మిత్రులు ఇచ్చిన సలహాలమేరకు బెంగళూరు నుంచి దొంగచాటుగా డ్రగ్స్ తీసుకొచ్చి హైదరాబాద్‌లో అమ్మకాలు సాగిస్తున్నట్లు ఎస్‌టీఎఫ్ పోలీసులు తెలిపారు. ఒక గ్రాము ఎండిఎంఎను రూ.12 వేల చొప్పున అమ్మకాలు సాగిస్తున్నట్లు నిందితుడు పోలీసులు చేపట్టిన విచారణలో తెలిసినట్లు చెప్పారు. ఎస్‌టీఎఫ్ పోలీసులు పట్టుకున్న ఎండిఎంఏ విలువ దాదాపు రూ. 50వేలు మేరకు ఉంటుందన్నారు. దాడిలో హెడ్‌కానిస్టేబుళ్లు లేఖాసింగ్, అలీమ్‌లు కానిస్టేబుల్స్ కార్తిక్,రాజేష్, వికాష్‌లు పాల్గొన్నారు. డ్రగ్స్‌ను పట్టుకున్న సీఐ, ఎస్ఐ, సిబ్బందిని ఎస్‌టీఎఫ్ డీఎస్పీ తిరుపతి యాదవ్ అభినందించారు.

మామ, బావమరిదిపై కత్తితో దాడి

అత్తాపూర్ జూన్ 3, ప్రభాతవార్త : మామ, బావమరిదిపై ఒక వ్యక్తి కత్తితో దాడిచేసిన ఘటన అత్తాపూర్ పోలిస్‌స్టేషన్ పరిధిలోని ఎంఎం పహాడీలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... కుటుంబ కలహాలతో అబ్దుల్లా తన మామ, బావమరిదిపై మటన్ కత్తితో విచక్షణారహితంగా దాడిచేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. దీంతో కోపోద్రిక్తులైన స్థానికులు అబ్దుల్లాను చితకబాది పోలీసులకు అప్పగించారు. దాడిలో గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం ఉస్మానియ ఆసుపత్రికి తరలించారు. అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బేకరీలో అగ్ని ప్రమాదం

సకాలంలో మంటలను ఆర్పివేసిన అగ్నిమాపక సిబ్బంది

మలక్‌పేట, జూన్ 3 ప్రభాతవార్త : ప్రమాదవశాత్తు ఓ బేకరిలో అగ్ని ప్రమాదం సంభవించిన సంఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. దీనికి సంబంధించి అగ్నిమాపక సిబ్బంది, పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. మూసారాంబాగ్‌లోని రెడ్‌రోజ్ బేకరీలో సోమవారం తెల్లవారుజామున పొగలు వ్యాపించి ప్రమాదవశాత్తు మంటలు రేకెత్తడంతో బేకరి నిర్వాహకులు మహ్మద్ అహ్మద్, అజార్‌లు గమనించి పోలీసులు,అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే మలక్‌పేట ఫైర్ అధికారి విష్ణుమూర్తి, సిబ్బందితోకలిసి మలక్‌పేట, గౌలిగూడ, సాలార్ జంగ్ మ్యూజియంలకు చెందిన 3 అగ్నిమాపక శకటాలను సంఘటనా ప్రాంతానికి రప్పించి మంటలను ఆర్పివేసారు. ప్రమాదవశాత్తు సంభవించిన అగ్ని ప్రమాదంలో కొంతమేర ఆస్థి నష్టం సంభవించగా ఎటువంటి ప్రాణ నష్టం జరుగలేదు. అగ్ని ప్రమాదం షార్ట్ సర్క్యూట్‌తో సంభవించి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మలక్‌పేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
కూకటపల్లి సర్కిల్-24
GHMC

02/GHMC/KPC-24/EE/2024-25 తేదీ: 03.06.2024

నిట్ నం: పైన పేర్కొన్నది. పని పేరు : వైన్ లింక్ మెష్ ఏర్పాటు. అంచనా మొత్తం/ECV : 29.15 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం : 04.06.2024 మ.3.00గం. 07.06.2024 మ.3.00గం. అధికారి పేరు, చిరునామా: శ్రీ డి.గోవర్ధన్‌గౌడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, కూకట్‌పల్లి సర్కిల్-24, సెల్ 9154299633. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కూకట్‌పల్లి సర్కిల్-24, GHMC.

DIPR.No.122-PP/CL/Advt/1/2024-25 తేదీ: 03.06.2024

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

నిట్ నం & తేదీ: 04/DB/EE/అల్వాల్ సర్కిల్/GHMC/2024-25 తేదీ: 03.06.2024

పనిపేరు : వైన్ లింక్ ఫెన్సింగ్ ఏర్పాటు. అంచనా మొత్తం: రూ.లక్షలలో: 38.85. ప్రారంభ తేదీ, సమయం: 04.06.2024 మ.2.00గం. బిడ్ స్వీకరణకు చివరి తేదీ,సమయం: 07.06.2024 మ.2.30గం. EE పేరు, చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అల్వాల్ సర్కిల్-27, GHMC. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అల్వాల్ సర్కిల్-27, GHMC.

DIPR.No.125-PP/CL/Advt/1/2024-25 తేదీ: 03.06.2024

సాహిత్య, సంగీత రంగంలో కృషి చేసిన వ్యక్తి రవీంద్రబాబు

చిక్కడపల్లి, జూన్ 3 ప్రభాతవార్త: మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టిసిక్రాస్‌రోడ్స్‌లోని 'కళాభారతిన సిటీ కల్చరల్ కేంద్రంలో కవిశ్రేష్ఠ, మధుర గాయకుడు రవీంద్రబాబు అరవా రచించిన 'రవి కిరణాలు', 'గద్వాల సోమన్న' రచించిన 'చిలుక పలుకులు'(50వ సంపుటి), స్వతగాలు(51 సంపుటి), జ్ఞాపకాల దొంతరలు(52వ సంపుటి) పుస్తకాల ఆవిష్కరణ సభ జరిగింది. ఇదే సందర్భంగా ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ విశ్వవిద్యాలయం నుంచి రవీంద్రబాబు అరవా కు సాహిత్యం, గానం, సమాజిక సేవా రంగంల్లో విశేష ప్రతిభకనబర్చినందుకు గౌరవ డాక్టరేట్‌ను అందుకున్న సందర్భంగా అభినందించారు. గనులు, భుగర్భశాఖ రిటైర్డ్ డైరెక్టర్, నిర్వాహక సంస్థ గౌరవ అధ్యక్షుడు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వి.డి.రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈ గ్రంథాలను సుప్రసిద్ధ కవి, కళారత్న బిక్కికృష్ణ సమీక్షించగా, ముఖ్యఅతిథిగా క్రియేటివ్ రైటర్ డాక్టర్ ఆటపాటి లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొనగా కార్యక్రమంలో సాహిత్యపోషకులు ఏఎల్.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వీడీ.రాజగోపాల్ రాసిన తెలంగాణ పాటను రవీంద్రబాబు అద్భుతంగా గానం నుంచి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవిసమ్మేళనంలో కవులు పాల్గొని తమతమ అమూల్యమైన కవితలను వినిపించారు.

వెంగళరావు నగర్‌లో సెల్‌ఫోన్ చోరీకి యత్నం

హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త: దారినపోయే యువకుడి నుంచి సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు యత్నించిన దుండుగలకు చుక్కెదురైంది. వెంగళరావు నగర్ ప్రాంతంలో సోమవారం చోటుచేసుకున్న ఈ ఘటనలో నిందితులు కత్తితో దాడిచేసినా తీవ్రంగా ప్రతిఘటించాడా సామాన్యుడు. వివరాల్లోకి వెళ్తే వెంగళరావు నగర్ స్థానిక హాస్టలో నివాసముంటున్న జాషువా కుమార్ రోడ్డుపై వెళ్తుంటే అడ్రస్ అడిగ

ఖాళీ స్థలంలో చెత్త తొలగించి పెన్సింగ్ వేయించాలి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చెత్త డంపింగ్ పాయింట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, జూన్ 3 ప్రభాతవార్త : ఉప్పల్ భరత్‌నగర్‌లోని కల్లు కంపౌండ్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో చెత్త తొలగించి స్థలానికి పెన్సింగ్ వేయించాలని స్థానికులు సోమవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఖాళీ స్థలం చుట్టూ పెన్సింగ్ వేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. సుమారు వంద గజాల స్థలం ఉందని, ఇందులో ప్రత్యేకంగా కమ్యూనిటిహాల్ నిర్మించాలని స్థానికులు సూచించారు. కబ్జా చేసిన స్థలాన్ని కాపాడాలని స్థానికులు విన్నవించారు. దీనిపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి విన్నవించడంతో సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు ఆకుల మహేందర్, పిల్లి నాగరాజు, నిరంజన్‌చారి, మేకల సర్వారెడ్డి, సుక్క కిరణ్, రంగ భాస్కర్‌గౌడ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

తొలిసారి టిఆర్ఎస్ జెండాను ఎగుర వేసిన స్వర్గీయ కొమురయ్యకు పురస్కారం

స్వర్గీయ కొమురయ్య యాదవ్ సతీమణి జెనిగె భారతమ్మను సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, జూన్ 2 ప్రభాతవార్త: రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర సమితిలో మొదట్లోనే చేరి నియోజకవర్గాల నాటి ఉమ్మడి మలక్‌పేట్ నియోజకవర్గంలోనే కాకుండా రంగారెడ్డి జిల్లాలోనే పార్టీ తరపున సరూర్‌నగర్ మండలంలో ఎంపిటిసిగా గెలిచి తొలిసారి టిఆర్ఎస్ జెండాను రెపరెపలాడించిన స్వర్గీయ జెనిగె కొమురయ్య యాదవ్‌కు పురస్కారం దక్కింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమంలో కొమురయ్య సేవలను గుర్తిస్తూ ఆయన సతీమణి కార్పొరేటర్ జెనిగె భారతమ్మను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. నాటి సరూర్‌నగర్ మండలంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడైన కొమురయ్య యాదవ్ 2001 సంవత్సరంలో కెసిఆర్ సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు. అప్పట్లో ఆయన ఎంపిటిసిగా గెలిచి టిఆర్ఎస్ జెండా ఎగుర వేసి చరిత్ర సృష్టించారు. అంతే కాకుండా తెలంగాణ ఉద్యమంలో పని చేసి కెసిఆర్ ప్రశంసలు కూడా అందుకున్నారు. కాగా తీవ్రఅనారోగ్యంతో ఆయన 2సంవత్సరాల క్రితం మృతి చెందారు. అయితే తెలంగాణ ఉద్యమంలో అందించిన సేవలు, తన ప్రతిష్ట ద్వారా పార్టీని గెలిపించిన ఆయనను స్మరిస్తూ సబితారెడ్డి ఆయన సతీమణి భారతమ్మను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో మీర్‌పేట్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కొమురయ్య కుమారుడు యువ నేత జెనిగె శ్రీనివాస్‌యాదవ్, సిల్వేరి సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

కరాటేతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి : సినీ నటుడు సుమన్

సినీ నటుడు సుమన్‌ను సన్మానిస్తున్న కొత్తకుర్మ శివకుమార్ తదితరులు

తుర్కయంజాల్, జూన్ 3 ప్రభాతవార్త: చిన్నారులు శారీరక, మానసిక ధృఢత్వం సాధించి, చదువులోనూ రాణించాలని సినీనటుడు, మార్షల్ ఆర్ట్స్ నిపుణుడు సుమన్ ఆకాంక్షించారు. తుర్కయంజాల్‌లోని వీఎన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 30వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. మలేషియా, గోవాలో జరిగిన ప్రపంచ కరాటే ఛాంపియన్ షిప్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. అలాగే వీఎన్ అకాడమీ సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సుమన్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా దిగ్విజయంగా అకాడమీని నిర్వహించి వందలాదిమంది చిన్నారులకు ధైర్యం, ఆత్మ విశ్వసాన్ని, శారీరక దృఢత్వం అందించినందుకు సంస్థ అధిపతి నరేందర్ ను ప్రత్యేకంగా అభినందించారు. శారీరక, మానసిక ధృఢత్వానికి కరాటే దొహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మా శివకుమార్, వీఎన్ అకాడమీ చైర్మన్ నరేందర్, నాయకులు కొంతం యాదిరెడ్డి, జొన్నాడ వెంకటరెడ్డి, సీనియర్ మాస్టర్లు ఎం.నర్సింగ్, కె.గణేష్, కె.సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ రాయబారం పౌరాణిక నాటక ప్రదర్శన

శ్రీ కృష్ణరాయబారం నాటకంలో పాల్గొన్న కళాకారులు

హైదరాబాద్,జూన్ 3 ప్రభాతవార్త : ఆర్కేపురం డివిజన్లోని ఇన్కమ్ టాక్స్ కాలనీ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీరామకృష్ణాపురం కాలనీలో శ్రీకృష్ణ రాయబారం పౌరాణిక పద్య నాటకం ప్రదర్శించారు. నటీనటులు తమ నటనా కౌశలంతో ముఖ్యంగా పద్యాలతో ప్రేక్షకులను అలరింపజేశారు. దుర్యోధనునిగా కొట్టె వెంకటాచార్యులు, కృష్ణునిగా సూలపాణి, గాంధారిగా సావిత్రి, దర్శకుడు రాజనాల నటీనటులు తమ అద్భుతమైన నటనతో మంత్రముగ్ధులను చేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి పాత్రధారి డాక్టర్ సూలపాణి మాట్లాడుతూ తాను సర్జన్ డాక్టర్ అయినప్పటికీ నాటక కళా రంగం అంతరించిపోకుండా ఉండాలని ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో పౌరాణిక పద్య నాటకమును ప్రదర్శిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజశ్రీ రామారావు, వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ, విజయలక్ష్మి, రాధ, నీలిమ, మునిపల్లె శ్రీనివాస్, భరద్వాజ్, రామస్వామి పాల్గొన్నారు.

అంబర్‌పేట డిఆర్‌సి కేంద్రంలో కౌంటింగ్ అంతా సిద్ధం

మలక్‌పేట, జూన్ 3 ప్రభాతవార్త: అంబర్‌పేట డిఆర్‌సి కేంద్రంలో మలక్‌పేట నియోజక వర్గానికి సంబంధించి కౌంటింగ్ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని సంబంధితఅధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని మలక్‌పేట అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని అంబర్‌పేట ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేయడం జరిగింది. నియోజకవర్గానికి సంబంధించి ఓట్ల లెక్కింపుకోసం 14 టెండర్లను ఏర్పాటు చేయగా 22 రౌండ్లలో మొత్తం ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు వివరించారు. కాగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపును నాంపల్లి కేంద్రంలో నిర్వహించనున్నారు.

నియోజకవర్గంలో 42 శాతం పోలింగ్ నమోదు

మే 13వ తేదీన జరిగిన హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలలో మలక్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంలో 42 శాతం పోలింగ్ నమోదయినట్లు సంబంధిత అధికారులు వివరించారు. మలక్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంలో 3లక్షల 17 వేల 636 మంది ఓటర్లు ఉండగా వాటిలో మొత్తం పోలైన ఓట్లలో 68,959 మంది పురుషులు, 66,848 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కౌంటింగ్ కేంద్రం వద్ద భారీ పోలీస్ బందోబస్తు

అంబర్‌పేట డిఆర్‌సి కేంద్రంలో నిర్వహించే మలక్‌పేట నియోజకవర్గానికి సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని సంబంధిత పోలీసు అధికారులు వివరించారు. కౌంటింగ్ పాస్ ఉన్నవారిని మాత్రమే అనుమతించడం జరుగుతుందని అంబర్‌పేట ఇండోర్ స్టేడియం పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులలో ఉంటుందని తెలిపారు. లెక్కింపు కేంద్రంలోకి మొబైల్ ఫోన్లను అనుమతించడలేదని, వాటిని భద్రపర్చేందుకు ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

ఉప్పల్‌లో తెలంగాణ దశాబ్ది ముగింపు వేడుకలు

ఉప్పల్, జూన్ 3 ప్రభాతవార్త : ఉప్పల్‌సర్కిల్‌పరిధిలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ముగింపు వేడుకలు ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం రామంతాపూర్‌లో బిఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన దశాబ్ది ముగింపు వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేసిన అమరుల త్యాగాలు మరువలేనివన్నారు. స్వరాష్ట్రం సిద్ధించాక పదేళ్లలో అటు అభివృద్ధి, ఇటు సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దారని కొనియాడారు. తెలంగాణ అధినేత కెసిఆర్ వల్లే అభివృద్ధి సాధ్యమైందన్నారు. అనంతరం రామంతాపూర్ హోమియోపతి ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరే టర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు, సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, సంపత్‌రావు,పాలకూరి శ్రీకాంత్‌గౌడ్, డా.బి.వి.చారి, శ్రీనివాస్‌రెడ్డి, కె.నర్సింగ్‌రావు, తిప్పని సంపత్, శంకర్,జహంగీర్,బోసాని పవన్, సోమిరెడ్డి, తూట్ నరసింహా, ఆలే రమేష్, మనీష్, ముత్యాల ఆనంద్, రవి, కైలాసపతి గౌడ్, మంజుల, లక్ష్మి, విజయ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జి అభ్యర్థులకు ఉచిత శిక్షణ

సైదాబాద్, జూన్ 3 ప్రభాతవార్త: జూనియర్ సివిల్ జడ్జి పోస్టులకు దరఖాస్తు చేసి ఆర్థిక పరమైన కారణాలతో కోచింగ్‌కు వెళ్లలేని ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీలతోపాటు పేదలకు సైదాబాద్ డివిజన్ కళ్యాణ్‌నగర్‌లోని తమ కార్యాలయభవనంలో ఉచితంగా శిక్షణఇవ్వనున్నట్లు హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ తెలిపారు. నిపుణులైన వారిచే శిక్షణ ఇవ్వబడుతుందని, జూన్ 4వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ కార్యాలయంలో నేరుగా లేదా ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని, వివరాలను మెయిల్ ద్వారా పంపించ వచ్చని ఆయన తెలిపారు.

అమ్మవారి దేవాలయంలో మండల పూజ

సైదాబాద్, జూన్ 3 ప్రభాతవార్త: దుర్గానగర్‌లోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పూర్తయి 41 రోజులు అయిన సందర్భంగా రావిరాల పరమేశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో మండల పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చీర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈటలకు మహిళా మోర్చ నేతల అభినందన

ఉప్పల్, జూన్ 3 ప్రభాతవార్త : మల్కాజిగిరి బిజెపి ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్‌ను సోమవారం బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నేతలు కలిసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో డా.శిల్పారెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరిలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బిజెపి గెలుపు కోసం మహిళా మోర్చ నేతలు కృషి అభినందనీయమన్నారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో మహిళలు విజయవంతంగా ప్రచారం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి మహిళా మోర్చ నేతలు పాల్గొన్నారు.

దశలవారిగా కాలనీల్లో సమస్యలను పరిష్కరిస్తా: కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

కార్పొరేటర్‌కు వినతిపత్రం అందిస్తున్న కాలనీవాసులు

హయత్‌నగర్, జూన్ 3 ప్రభాతవార్త: దశలవారిగా నిధులను కేటాయించి కాలనీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన డివిజన్ పరిధిలోని దుర్గానగర్ కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేయాలని, తాగునీటి సదుపాయం కల్పించాలని కాలనీవాసులు కార్పొరేటర్‌కు సమస్యలను విన్నవించారు. తరుచూ విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ అధికారులతో మాట్లాడి దశలవారిగా కాలనీలో సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. విద్యుత్ సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు.

వనస్థలిపురం నివానుల సంక్షేమ సంఘం స్టీరింగ్ కమిటి సమావేశం

వనస్థలిపురం,జూన్ 3 ప్రభాతవార్త: వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం స్టీరింగ్ కమిటి ఎగ్జిక్యూటివ్ సమావేశాన్ని చైర్మన్ కె. లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న స్టీరింగ్ కమిటి సభ్యుల కమిటీ నిర్ణయంమేరకు కొత్తగా రాయబడిన బైలాస్‌ను రూపకల్పన చేసి రిజిస్టర్ చేయించాలని నిర్ణయించారు. దీని నిర్వహణను వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం మాజీ జనరల్ సెక్రటరీ కె. సంజయ్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు. సంజయ్‌కుమార్‌కు కాలనీవాసి నర్సింహ్మరాజు సహకారం అందించాలని నిర్ణయించారు. బైలాస్ రిజిస్టర్ అయిన పిదప ఆ రిజిస్టర్ బైలా ప్రకారం ఎన్నికలు నిర్ణయించుటకు ఏకగ్రీవంగా నిర్ణయించి ఆ రిజిస్టర్, కొత్త బైలాస్ మార్పు చేయబడ్డ పుస్తకాలు వారికి అందజేసి స్టీరింగ్ కమిటిని రద్దు చేస్తున్నట్లు స్టీరింగ్ కమిటి చైర్మన్ కె.లక్ష్మయ్య తెలిపారు. సమావేశంలో సభ్యులు కె.శాంతప్ప, నందకుమార్‌పురోహిత్, మహదేవ్ కొంకణి, జగదీష్ కుమార్, డా.ప్రభాకర్, ఆశోక్‌కుమార్, అనూప్‌కుమార్, ఎన్.అంజన్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తదితరులు

వనస్థలిపురం, జూన్ 3 ప్రభాతవార్త: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకల్లో భాగంగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ది కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. అదే విధంగా నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. నాగోల్ లో ఎస్.టీ.పీ.ప్లాంట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎస్.ఎన్.డి.పీ.పనులతో ఎన్నో సత్ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ పనుల్లో భాగంగా ఎన్ని ఇబ్బందులు ఎదురయిన వాటిని అధిగమించామని పేర్కొన్నారు. ఇంకా కొన్ని పనులు చివరిదశలో ఉన్నాయని వాటిని కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేస్తామన్నారు. ప్రధాన ట్రాఫిక్ సమస్యలు ఉన్న చోట స్కై, ఫ్లైఓవర్లు నిర్మించి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పరిష్కరించామని పేద ప్రజలకు మరింత వైద్య సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడు మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మించడం జరుగుతుందని, ప్రస్తుతం నిర్మాణదశలో ఉన్నాయని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని మరికొన్ని ఫ్లైఓవర్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఆర్.ఏం.ఓ. కృష్ణ, మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, గజ్జల మధుసూదన్‌రెడ్డి, సుమన్‌గౌడ్, మాధవరం నర్సింహారావు, మధుగౌడ్, సామ బుచ్చిరెడ్డి, శివశంకర్, సత్యంచారి, ఖైసర్, సంజయ్, మిట్ట రామ్మోహన్, అజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి



ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న ఉద్యమకారులు

సైదాబాద్, జూన్ 3 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకల సందర్భంగా చంపాపేటలోని ప్రొఫెస్ జయశంకర్ విగ్రహానికి ఉద్యమకారులు రామ్ లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బైగళ్ల రాము, నర్సింహారెడ్డి, రమేష్, లక్ష్మణ్, హబీబ్, మహ్మద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ఉంటాం : రామ్‌ప్రదీప్

బాలికకు ఉచిత విద్య, వైద్యం అందించడానికి శ్రీకారం చుట్టిన రామ్ ప్రదీప్

కుషాయిగూడ, జూన్ 3 ప్రభాతవార్త : నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య వైద్యం అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని బిజెపి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికార ప్రతినిధి మునిగంటి రామ్‌ప్రదీప్ పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గం మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ చైతన్య నగర్‌లో నివసిస్తున్న నాగరాజు కుమార్తె కావేరి ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడడంతో తీవ్రంగా గాయాలై గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. కావేరి నడుము వెన్నుపూసకి గాయమైందని వైద్యులు నిర్ధారించారు. దీంతో విషయాన్ని రాంప్రదీప్, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు. వెంటనే వారు స్పందించి గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి కావేరికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. కావేరి ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుండడంతో రాంప్రదీప్ ప్రముఖ విద్యావేత్త సతీష్‌తో చర్చించి ఉచిత విద్య అందిస్తామని హామీనిచ్చారు. తమ కూతురుకి మెరుగైన చికిత్స అందించి ఉచిత విద్య సదుపాయం కల్పించినందుకు కావేరి తల్లితండ్రులు ఆనందం వ్యక్తపరిచారు.

పెద్దనాలాలో పూడికతీత పనులను వెంటనే ప్రారంభించాలి : కార్పొరేటర్

నాచారం, జూన్ 3 ప్రభాతవార్త : వర్షాలు ప్రారంభమైనా నేటికి జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు నాచారం పెద్దనాలాలో పూడికతీత పనులను ప్రారంభించలేదని కార్పొరేటర్ శాంతిసాయిజన్‌శేఖర్ పేర్కొన్నారు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదులు చేసినా వారు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రతి సంవత్సరం పూడిక తీత పనులు ఇప్పటికే పూర్తి అయ్యేవన్నారు. పూడిక తీత పనులు పూర్తి అయిన తరువాత తమ లెటర్ హెడ్ మీద పనులు అయ్యాయని లెటర్ హెడ్‌పై ఇస్తేనే మంజూరు కావలసిన బిల్లులను కూడ కార్పొరేటర్ ఎలాంటి లెటర్ ఇవ్వకుండానే ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లకు బిల్లులు ఎలా ఇస్తారని ప్రశించారు. ఈ విదంగా గత మూడు సంవత్సరాలుగా కార్పొరేటర్ లెటర్ లేకుండానే బిల్లులు మంజూరు చేయడంపై తాము జీహెచ్ఎంసీ కమీషనర్, జోనల్ కమీషనర్లకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా నాచారం పెద్ద నాలాలో పేరుకుపోయిన పూడిక తీత పనులను చేపట్టి ముంపు వాటిల్లకుండా చూడాలని వారు కోరారు.

నేరేడ్‌మెట్ ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పండ్లను పంపిణీ చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

నేరేడ్‌మెట్, జూన్3 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ముగింపు ఉత్సవాల్లో భాగంగా నేరేడ్‌మెట్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు టి.ఆర్.ఎస్ నాయకులు పండ్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హాయంలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రజలు అనుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వైభవంగా నిర్వహించారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ తూతూ మంత్రంగా నిర్వహించి ఉత్సవాల పేరిట కోట్ల రూపాయలను దండుకోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఆర్.ఎస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్‌చార్జి కపూర్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, నాయకులు రావుల అంజయ్య, పరుశరామ్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మదుసూధన్ రెడ్డి, శ్యామ, రమేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర మరువలేనిది : సబితా ఇంద్రారెడ్డి

తెలంగాణ మలిదశ ఉద్యమకారులను సన్మానించిన సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, జూన్ 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర మరువలేనిదని రాష్ట్ర తొలి మహిళా మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి కొనియాడారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ చందన చెరువు కట్టపై రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమకారులకు, మలిదశ ఉద్యమకారులను, అమరుల కుటుంబ సభ్యులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి పోసిన ఉద్యమకారులు ఎప్పటికీ గుర్తుంటారని, వారు అందించిన సేవలు మరువలేనివని తెలిపారు. ఉద్యమకారులకు బిఆర్ఎస్ ఎప్పటికీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అంతకు ముందు సబితా ఇంద్రారెడ్డి తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి అమరులైన ఉద్యమకారుల ఆత్మశాంతి కోసం 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ ఛైర్మన్ రజని సాయిచంద్, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఆయాచితం శ్రీధర్, మీర్‌పేట్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ల బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్‌రెడ్డి, రామిడి రాంరెడ్డి, నియోజకవర్గ నాయకులు అరవింద్ శర్మ, లక్ష్మీనర్సింహారెడ్డితో పాటు నియోజకవర్గంలోని వివిధప్రాంతాలకు చెందిన ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కృషి : మాజీ హోంమంత్రి మహమూద్ అలీ



జాతీయ జెండాను ఎగురవేస్తున్న మాజీ హోంమంత్రి మహమూద్ అలీ

మలక్‌పేట, జూన్ 3 ప్రభాతవార్త: ప్రజల ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామని మాజీ హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకల ముగింపు కార్యక్రమంలో భాగంగా అజంపురలోని బిఆర్ఎస్ కార్యాలయంలో వద్ద జిరగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. మలక్‌పేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంఛార్జి ఆజం అలీ అధ్యక్షత వహించగా, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లాయఖ్‌అలీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మలక్‌పేట నియోజకవర్గం బిఆర